PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 31-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 269 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## 'నైరుతి' రాక మరింత ఆలస్యం

- నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యం
- జూన్ 4 లేదా 5న కేరళ తీరానికి చేరే అవకాశం
- ముందుగా మే 26న వస్తాయని ఐఎండీ అంచనా
- ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాల వేగం తగ్గింది
- కేరళ తర్వాత 2-3 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశం
- గతేడాది మే 24నే కేరళను తాకిన నైరుతి
- ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షాల సూచన
- జూన్‌లో పలు రాష్ట్రాల్లో వడగాలుల హెచ్చరిక



మిగతాది 2లో

## జవాబుదారీతనం ఉండాల్సిందే..

### నీట్ పేపర్ లీక్‌పై సుప్రీం

నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేజి 2లో ▶



# ఎస్ఐఆర్‌పై నేతలంతా సంపూర్ణ అవగాహనతో ఉండాలి: సీఎం రేవంత్

**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో తలెత్తే సమస్యలపై నాయకులందరికీ సంపూర్ణ అవగాహన ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.**

**ఎస్ఐఆర్ వల్ల లంబాడీ, ఆదివాసీ, వలస కార్మికులు, దళితులు, మైనార్టీలు మరియు మహిళల ఓట్లు పోయే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.**

హైదరాబాద్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో తలెత్తే సమస్యలపై నేతలంతా సంపూర్ణ అవగాహనతో ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. లంబాడీ, ఆదివాసీ, వలస కార్మికులకు ఎస్ఐఆర్ పెద్ద సమస్య కావొచ్చన్నారు.

"ఎస్ఐఆర్‌తో దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశముంది. దీనివల్ల తలెత్తే సమస్యలపై నేతలకు పూర్తి అవగాహన ఉండాలి. ఎస్ఐఆర్ కోసం అన్ని నియోజకవర్గాల్లోనూ ఇన్‌ఛార్జ్‌లను నియమించాలి. వారు సరిగా పనిచేస్తే ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూడొచ్చు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను 10 రోజులకోసారి కలుస్తాను. నెలలో 3 రోజులు కార్యకర్తల కోసం సమయం కేటాయిస్తా. నాతో సహా అందరూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందే. బూత్ ఎన్‌రోలర్ల సాయంతో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ సభ్యత్వాలు చేయించాం.





## దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు తెలంగాణ నుంచే:

### మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో 13వేల వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 2 లక్షల మంది సిబ్బంది సేకరణలో పాల్గొంటున్నారని చెప్పారు. సేకరణ కేంద్రాలకు 20.86 కోట్ల గన్నీ బ్యాగులు పంపామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.11,050 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "ధాన్యం సేకరణకు బిహార్, బెంగాల్ కార్మికులపై ఆధారపడి ఉన్నాం. బెంగాల్ ఎన్నికలకు కార్మికులు స్వస్థలాలకు వెళ్లి రావడం ఆలస్యమైంది. మద్దతు ధర కోసం మా ప్రభుత్వం రూ.49 వేల కోట్లు వెచ్చించగా.. గత ప్రభుత్వం రూ.10వేల కోట్లే ఇచ్చింది. ఈ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. ఈ మాట కేంద్రమే చెప్పింది. గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొనుగోళ్ల కంటే ఇప్పుడు ఎక్కువ కొంటున్నాం. కేంద్ర ప్రభుత్వ విధానాలు పాటిస్తూ చెప్పిన దానికంటే అదనంగా కొనుగోలు చేశాం.

## న్యాయవాది స్విమ్మింగ్‌కు వెళ్తుండగా స్కార్పియోతో ఢీకొట్టి హత్య: సీపీ సజ్జనర్



హైకోర్టు న్యాయవాది ఖాజా మొహిజుద్దీన్ హత్య కేసును ఛేదించామని హైదరాబాద్ సీపీ సజ్జనర్ తెలిపారు. ప్రమాదంలా కనిపించిన ఈ ఘటన వెనుక పక్కా కుట్ర ఉందని.. దర్యాప్తులో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను సీపీ వెల్లడించారు. 2లో

## కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

### పార్థివ దేహం వద్ద పుష్పాంజలి

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. గుండెపోటుతో కాసర్ల పద్మ మరణించారనే వార్త తెలియగానే హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయల్దేరి ఆయన సిరిసిల్లకు వచ్చారు.



## కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

- కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

'స్వచ్ఛ గోదావరి- పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పేజి 2లో ▶




## కిరణ్ కుమార్ సేవలు ఆదర్శనీయం




- విభిన్న విభాగాల బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహణ
- శాఖ నిబంధనలపై అపారమైన పట్టు
- ఆంధ్రప్రదేశ్ శకటం రూపకల్పనలో కీలక పాత్ర
- కుటుంబం కంటే పనికే మొదటి ప్రాధాన్యత
- పదవీ విరమణ చేసిన అదనపు సంచాలకులు

2లో

## రూ.1500 కోట్ల భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా యత్నం:



హైదరాబాద్: నకిలీ పత్రాలతో గండిపేటలో రూ.1500 కోట్ల విలువైన భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహా కొందరు యత్నించారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. పేజి 2లో ▶

## కేఎన్ఆర్ బ్యాంకు లావాదేవీలు చూస్తే అవాక్కవ్వాల్సిందే: పట్టాభి



మంగళగిరి: గతంలో జగన్‌కు పీఏగా పనిచేసిన కేఎన్ఆర్‌కు సంబంధించిన బ్యాంకు ఖాతాల లావాదేవీలు చూస్తే అవాక్కవ్వాల్సిందేనని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. పేజి 2లో ▶

# సంపాదకీయం

## మోదీ సర్కార్‌కు 'బొద్దింకల' బెదురు!

సర్వవ్యాపక జీవి బొద్దింక మన రాజకీయ పరిభాషలో భాగం కావడానికి చాలా కాలం ముందే అది నా పాత్రికేయ పదావళిలో ఒక భాగంగా ఉండేది. జర్నలిజంపై నా ప్రసంగాలలో నేను తరచు పాత్రికేయులను బొద్దింకలతో పోల్చుతూ ఉండేవాణ్ణి. ఎందుకు? రేపు, ప్రపంచం ఒక మహా అణ్వాయుధ దాడికి (అది సంభవించకుండా ఉండుగాక) గురైతే బతికి బయటపడే జీవి బొద్దింక ఒక్కటే కదా. మానవాళి విధ్వంసాన్ని బ్రేకింగ్ న్యూస్‌గా నివేదించేందుకు ఎవరో ఒకరు తప్పనిసరిగా అవసరమమవుతారు. ఆ ఎవరో ఒకరు పాత్రికేయులు కాక మరెవరు?

సమాజ సమస్యలను పరిష్కరించడంలో దేశ రాజకీయ వ్యవస్థ ఘోర వైఫల్యం పట్ల పెల్లుబుకుతోన్న ఆగ్రహావేశాలను 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆకస్మిక ఆవిర్భావం నిండుగా ప్రతిబింబించింది. పాలనను అవినీతిమయం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహరిస్తున్న భయానక అంధకారాన్ని ఎత్తిచూపేందుకు మురికి తావుల్లో నడయాడే కీటకం బొద్దింకను నిరసనకారులు ఒక ప్రతీకగా తీసుకున్నారు. పాలకులు అంతకంతకూ చక్రవర్తుల్లా ప్రవర్తిస్తున్న ఒక రాజకీయ విశ్వంలో మనం ఉన్నాం. అధికారాలను విచక్షణారహితంగా చెలాయిస్తున్న పాలకులను గట్టిగా ఎదుర్కోలేనిరీతిలో ప్రతిపక్షం చీలిపోయి ఉన్న రాజకీయ విశ్వమది. ఈ వికృత రాజకీయ విశ్వంలోకి బొద్దింక పాకుకుంటూ వచ్చింది.

అసహ్యకరమైన కీటకాన్ని చిహ్నంగా స్వీకరించిన ఒక అసాధారణ వ్యంగ్య నిరసన ఉన్నపాటున ఒక ఉద్యమంగా పరిణమించింది. సుదూర అమెరికన్ విశ్వవిద్యాలయంలో ఉన్న ఒక అజ్ఞాత రాజకీయ సందేశ వ్యూహకర్త ఈ ఉద్యమాన్ని ఆరంభించి భారతదేశ అధికార నడవాలలో ప్రకంపనలు సృష్టించాడు. భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన (పూర్తిగా అనవసరమైన) 'బొద్దింక' వ్యాఖ్యలు పురికొల్పిన ఆన్‌లైన్ వేలం వెర్రి ప్రపంచ అతి పెద్ద రాజకీయ పార్టీ, మహాశక్తిమంతమైన భారత రాజ్య వ్యవస్థను తీవ్రంగా కలవరపరిచింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఒక కేసు విచారణ సందర్భంగా 'కొంతమంది యువకులు ఉద్యోగాల్లేక, చేస్తున్న పనిలో గుర్తింపు లేక బొద్దింకల్లా అన్ని చోట్లకు విస్తరిస్తున్నారు. వారు మీడియా, సోషల్ మీడియా, ఆర్టీఐ కార్యకర్తలుగా మారి వ్యవస్థలపై దాడి చేస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఒక డిజిటల్ తిరుగుబాటుకు దారి తీశాయి. ఆగ్రహం ఆ తిరుగుబాటును ఉసిగొల్పగా వ్యంగ్యం దానికి అసాధారణ శక్తినిచ్చింది.

సీజేపీ ఒక రాజకీయ పార్టీ కూడా కాకపోవడం ఈ బొద్దింకల ఉద్యమాన్ని మరింత ఆకర్షణీయమూ, ఆసక్తిదాయకమూ చేస్తోంది. దానికొక నాయకుడు లేడు, ఇంచుమించు 150 కోట్ల ప్రజలతో అపార వైవిధ్యాలతో అలరారుతున్న దేశంలో చాలావరకు సైబర్ స్పేస్‌లోనే జరుగుతున్న ఉద్యమం యథాతథ పరిస్థితులకు ముప్పు కాబోదు. అయినా నరేంద్ర మోదీ నాయకత్వంలోని పాలనా వ్యవస్థ సీజేపీ గురించి ఎందుకు అంతగా ఆందోళన చెందుతోంది? విదేశీ నిధులతో జరుగుతున్న ఉద్యమమని సీజేపీని మోదీ ప్రభుత్వ మంత్రులు విమర్శించారు. దాని అనుయాయుల్లో చాలా మంది పాకిస్థాన్‌లో ఉన్నారని మోదీ సర్కార్ మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా హ్యాండిల్స్‌కు అవరోధాలు కల్పించారు. వాటిని తమ ఆన్‌లైన్ దాడులకు లక్ష్యంగా చేసుకున్నారు సీజేపీ వెనుక ఆమ్ ఆద్మీ పార్టీ పరోక్ష ప్రమేయమున్నదని పలువురు ఆరోపించారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే గతంలో ఆమ్ ఆద్మీ పార్టీ సామాజిక మాధ్యమాలలో పనిచేసినవాడు కావడమే ఆ ఆరోపణకు ఆధారం.

అధికారపక్షంలో ఈ ఆందోళనకు నాలుగు కారణాలు ఉన్నాయి. మొదటిది-- తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు రాజకీయ కథనాల నియంత్రణపై పెద్ద ఎత్తున ఆధారపడిన ప్రభుత్వం మోదీ సర్కార్. దాని పాలన రేయింబవళ్ల వాణిజ్య ప్రచారంలా సాగుతోంది: విజయాలను ఘనంగా చెప్పుకోవడం, వైఫల్యాలను పూర్తిగా కప్పిపుచ్చడం, సరికొత్త నినాదంతో ముందుకు సాగడం. ఏటా కోటి ఉద్యోగాల సృష్టి ఒక స్వప్నంగానే మిగిలిపోయింది. రైతుల ఆదాయాలు రెట్టింపు కావడమనేది జరగనే లేదు. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఆగనే లేదు. అయినా ప్రభుత్వ అధ్వాన పనితీరును పాలకుల కథనాలు పూర్తిగా కప్పిపుచ్చుతున్నాయి. అయితే ఇంటర్నెట్ బొద్దింకలు ఈ ప్రభుత్వ కథనాలను విశ్వసించేందుకు నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారు. ఈ తిరస్కారమే ప్రభుత్వాన్ని తీవ్రంగా కలవరపరుస్తోంది.

రెండోది-- యువత ఆగ్రహం. ఎన్నికలలో జయాపజయాలను అది నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తుందనేది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం. జీడీపీ అంకెలు పతాక శీర్షికలవుతున్నాయి. జాతీయవాద భావోద్వేగాలు ఉధృతమవుతున్నాయి. అయినా ఒక అంతులేని అభద్రతా భావంతో నేటి తరం సతమతమవుతోంది. లక్షలాది విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు అంతకంతకూ తగ్గిపోతున్నాయి. పరీక్షల ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. ఆర్థిక వ్యవస్థ పురోగతి అస్తుబిస్తుగా ఉన్నది. యువ భారతీయులలో నెలకొన్న అసంతృప్తి నైరాశ్యంలోకి జారిపోతోంది. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు శ్రద్ధ చూపడం లేదన్నది యువత ప్రధాన ఆరోపణ. వారి ఆగ్రహం భావజాలపరమైనది మాత్రమేకాదు, పూర్తిగా వ్యక్తిగతమైనది కూడా.

ఇది ఇటీవలి ఎన్నికలలో స్పష్టంగా కన్పించింది. ముఖ్యంగా తమిళనాడులో విజయ్ రాజకీయ సంచలనంలో సంప్రదాయ రాజకీయాల పట్ల యువ ఓటర్ల అసహనం పూర్తిగా ప్రతిబింబించింది. దేశవ్యాప్తంగా యువ ఓటర్లు అంతకంతకూ కాలం చెల్లిన రాజకీయ ద్వంద్వాల -- వామక్షాలు వర్సెస్ మితవాద పక్షాలు, ఉన్నత వర్గం వర్సెస్ ప్రజాకర్షక వాదం,--ను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నారు. భవితనిచ్చే నవ్యత, వాస్తవికత, భావోద్వేగ బాంధవ్యాలకోసం వారు ఆరాటపడుతున్నారు. ఇంటర్నెట్ ద్వారా విశాల, విస్తృత సమూహాలను సమీకరించే మీమ్ సంస్కృతి వారి నిరసనను వ్యక్తం చేసే భాషగా మారింది. కాక్రోచ్ జనతా పార్టీకి ప్రాణవాయువుగా ఉన్న ఈ మీమ్ సంస్కృతి, బహుశా ఆ పార్టీకి సంబంధించి చాలా తక్కువగా అర్థం చేసుకున్న విషయమని విశదమవుతుంది. వ్యంగ్యం ఒక రాజకీయ ఆయుధమయింది. నిరంకుశ పాలనా వ్యవస్థలు ఆశ్చర్యకరంగా తరచు ఈ పదునైన శస్త్రాన్ని నెదుర్కోలేక ఆత్మరక్షణలో పడుతుంటాయి. ప్రతిపక్షాల ప్రసంగాలు, టెలివిజన్ చర్చలు, ఆగ్రహ సంపాదకీయాలను అవి సంబాళించుకుంటాయి. ఎందుకంటే అవి సుపరిచితమైన సమరాస్త్రాలే. అయితే పరిహాసాన్ని తట్టుకోవడం చాలా కష్టం. దానిని అణచివేయడం మరీ అసాధ్యం. ఒక పత్రికా ప్రకటన కంటే ఒక మీమ్ వడివడిగా విస్తృత ప్రభావాన్ని నెరపుతుంది. మీమ్ ది కాంతివేగం! చాలా జాగ్రత్తగా పెంపొందించుకుని పటిష్ఠం చేసుకున్న పేరు ప్రతిష్ఠలను ఒక ఎత్తి పొడుపు లేదా పరుషోక్తి ఒక క్షణంలో కూల్చివేస్తుంది. పరిహాసానికి పవిత్ర వస్తువు అనేది ఏమైనా ఉంటుందా? ఉండదు. అధికారం ఎప్పుడైతే ఎగతాళికి గురవుతుందో అప్పుడే దాని ప్రాభవ కాంతులు మసకబారడం ప్రారంభమవుతుంది.

మూడోది-- సీజేపీ ఘోషించిన అంశాలన్నీ ప్రగాఢంగా ప్రతిధ్వనిస్తున్నాయి: పెచ్చరిల్లుతోన్న నిరుద్యోగిత; ప్రశ్న పత్రాల లీక్‌లు; పాదుకుపోయిన అవినీతి; అనైతిక పార్టీ ఫిరాయింపులు; ఆప్తులు, ఆశ్రితులు, ఆస్తిపరుల ప్రయోజనాల పరిరక్షణకే పాలనా వ్యవస్థ ప్రాధాన్యమివ్వడం మొదలైనవి. ఈ 'బొద్దింకల' ఉద్యమం ఒక గందరగోళ వ్యవహారంగా కనిపించవచ్చు; అప్పుడప్పుడూ ఆదర్శాల ఆరాటం లేదా నైరాశ్యాల నిరుత్సాహంలో ఉన్న కుర్రకారు కదన కాహళిగా విన్పించవచ్చు గానీ అది అసంఖ్యాక యువత నిజమైన ఆందోళనలే ఆధార భూమికగా ఉన్న అపూర్వ ఉద్యమమది. యువతను పీడిస్తున్న వ్యాకులతలను తొలగించడంలో ఘోరంగా విఫలమైన సంప్రదాయ రాజకీయాలను నిరసిస్తున్న పెనుకేక అది.నాల్గవది-- అంతకంతకూ బలపడుతోన్న ప్రతి నిరంకుశ పాలనా వ్యవస్థ, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను జాతి వ్యతిరేక చర్యగా చట్టవిరుద్ధం చేసేందుకు ప్రయత్నిస్తుంది. విమర్శను అసమ్మతిగా భావించడానికి బదులు ఒక కుట్రగా పరిగణిస్తుంది. అధికారాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ క్రమంగా కుదించుకుపోతూ చివరకు వ్యంగ్య వ్యాఖ్యలను సైతం తన మనుగడకు ముప్పుగా చూడడం ప్రారంభమవుతుంది. ఇదిగో, ఇటువంటి సందర్భాన్నే సీజేపీ సృష్టించింది.

## కేఎన్ఆర్ బ్యాంకు లావాదేవీలు చూస్తే అవాక్కవ్వాల్సిందే: పట్టాభి

మొదటిపేజీ తరువాయి

ఎవరి ఖాతాల్లోకి ఎన్ని రూ.కోట్లు వెళ్లాయో ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయని తెలిపారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీ4 పథకం ద్వారా పేదలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఆలోచన చేశారని అన్నారు. గొడ్డలి పార్టీకి కూడా ఒక పీ4 ఉందని.. అదే.. 'పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్' అని ఎద్దేవా చేశారు. "అడ్డగోలుగా ఆస్తులు సంపాదించడం.. ఖజానాలో సొమ్ములు నింపుకోవడమే గొడ్డలి పార్టీ పీ4. పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్ ద్వారా అనేక మంది లబ్ధిపొందారు. కేఎన్ఆర్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతా పరిశీలిస్తే రూ.20 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఒక సాధారణ పీఏ అర్ధాంగి బ్యాంకు ఖాతాలోకి రూ.20కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి. తిరుపతి, జగ్గయ్యపేట, దర్శి, భోగాపురం ప్రాంతాల్లో ఎకరాలకు ఎకరాలే ఉన్నాయి. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, కడప, తిరుపతిలో హైక్లాస్ అపార్టుమెంట్లు, విల్లాలు ఉన్నాయి. ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటకలో ఆస్తులు విస్తరించాయి. జర్నలిస్టుగా ఉంటూ చిన్న వ్యాపారాలు చేసి సంపాదించారని బుకాయిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని సీనియర్ జర్నలిస్టులు వందలమంది ఉన్నారు. సాధారణ పీఏగా ఉన్న వ్యక్తి.. ఇన్ని కోట్లు, బంగారం ఎలా సంపాదించారు. రూ.కోట్ల ఆస్తులు ఎలా సంపాదించవచ్చో నేర్పించేందుకు కేఎన్ఆర్ ట్రైనింగ్ సెంటర్ పెట్టుకోవచ్చు" అని పట్టాభి విమర్శించారు.

## రెండ్రోజుల మహానాడు దిగ్విజయం

అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు నాయుడు సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మనకు నేర్పారని చెప్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారని పేర్కొన్నారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ ఇప్పుడూ ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ మహానాడుకు వేదిక అయి.. పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై.. నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని చెప్పారు.

## న్యాయవాది స్విమ్మింగ్‌కు వెళ్తుండగా స్కార్పియోతో ఢీకొట్టి హత్య: సీపీ సజ్జనర్

మొదటిపేజీ తరువాయి

"ఈ నెల 23న ఉదయం మొహిజుద్దీన్ స్విమ్మింగ్‌కు వెళ్తుండగా స్కార్పియో వాహనంతో నిందితులు ఢీకొట్టి హత్య చేశారు. వాహనానికి నంబర్ ప్లేట్లు లేకుండా వచ్చి ఢీకొట్టారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించాం. ప్రత్యేక బృందాలతో వారిని అదుపులోకి తీసుకున్నాం. వక్ఫ్ ఆస్తులు, ట్రిబ్యునల్ కేసుల వివాదాలే హత్యకు ప్రధాన కారణంగా విచారణలో వెల్లడైంది. ప్రధాన కుట్రదారుడు ముజాహిద్ ఆలంఖాన్‌ను అరెస్ట్ చేశాం. మొహిజుద్దీన్ హత్య కోసం రూ.15 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

హరియాణాలోని పానిపట్‌లో కిషన్ అలియాస్ పప్పును అదుపులోకి తీసుకున్నాం. జనవరి నుంచి న్యాయవాది కదలికలపై నిందితులు రెక్కీ నిర్వహించారు. హత్య కోసం ప్రత్యేకంగా స్కార్పియో వాహనం కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. డ్రైవర్ అభిజిత్ అలియాస్ నాని వాహనం నడిపి హత్య చేసినట్లు గుర్తించాం. నిందితుల నుంచి రూ.10.10 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. హత్యకు ఉపయోగించిన స్కార్పియో వాహనాన్ని సీజ్ చేశాం. నిందితుల్లో మరికొంతమంది పరారీలో ఉన్నారు.. వారి కోసం గాలింపు కొనసాగుతోంది" అని సజ్జనర్ వివరించారు.

## కిరణ్ కుమార్ సేవలు ఆదర్శనీయం

మొదటిపేజీ తరువాయి

సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలు అందించిన పి. కిరణ్ కుమార్ శాఖకు ఒక ఆదర్శమని ఆ శాఖ సంచాలకులు కెఎస్ విశ్వనాథన్ తెలిపారు.




విజయవాడ ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు పి. కిరణ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. 33 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ శాఖ తరఫున ఘనంగా సత్కరించారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి**

కిరణ్ కుమార్ ఒకే సమయంలో విభిన్న విభాగాల బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేవారని విశ్వనాథన్ కొనియాడారు. అవుట్‌డోర్ పబ్లిసిటీ, అడ్మినిస్ట్రేషన్, ఢిల్లీ విభాగాలు, ఫోటోగ్రఫీ, క్యాబినెట్ మీటింగ్ బ్రీఫింగ్స్, రిపబ్లిక్ డే శకటాల రూపకల్పన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. శాఖకు సంబంధించిన ప్రతి జీవో, రూల్స్ పూర్తి హిస్టరీని ఆయన వేళ్లపై ఉంచుకునేవారని తెలిపారు. అనేక చట్టాలు, నిబంధనల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.

**ప్రతిభకు గుర్తింపు**

మీడియా మేనేజ్‌మెంట్, కవరేజ్ బాధ్యతలను ఎలాంటి లోపాలు లేకుండా కిరణ్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారని విశ్వనాథన్ ప్రశంసించారు. దేశ రాజధాని వేదికగా ఎంతో ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ ఏటికొప్పాక శకటం డిజైన్, ప్రదర్శన వెనుక ఆయన నిరంతర శ్రమ, సృజనాత్మకత దాగి ఉన్నాయని పేర్కొన్నారు. సుదీర్ఘ సర్వీస్‌లో ఉంటూనే లా, క్రిమినాలజీ వంటి మరెన్నో కోర్సులు చేస్తూ నిరంతరం తన నైపుణ్యాలను పెంపొందించుకున్నారని గుర్తుచేశారు. కిరణ్ కుమార్ లోని సినియారిటీ, సిన్సియారిటీని యువ సిబ్బంది అందరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

**త్రీడీ సూత్రంతోనే పని**

పదవీ విరమణ చేస్తున్న అదనపు సంచాలకులు పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ డెడికేషన్, డివోషన్, డిటర్మినేషన్ అనే త్రీడీ సూత్రాలతోనే తాను పనిచేశానని, పీఆర్వోలకు జర్నలిజం పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. ఇక్కడ పనిచేయడం వల్లే నలుగురు రాష్ట్రపతులు, ముగ్గురు ప్రధానమంత్రులను కలిసే అరుదైన అవకాశం దక్కిందని గుర్తుచేసుకున్నారు. పుట్టపర్తి వేడుకలు, పుష్కరాల వంటి సమయాల్లో వివిధ ప్రణాళికలతో ట్రాఫిక్, మీడియా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. తన విజయాలన్నీ టీమ్ వర్క్ వల్లే సాధ్యమయ్యాయని చెప్పారు.

**ఘనంగా సత్కారం**

వెళ్ళిన ప్రతిచోటా చెరగని ముద్ర వేసేలా సిబ్బంది పని చేయాలని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్రరావు, ఓ. మధుసూధన, కృష్ణా రెడ్డి, టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, ఎంప్యానల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నాగరాజు, శ్రీరామ్ యాదవ్, ప్రసాద్ కుమార్, కోటేశ్వరరావు, ఇతర జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు.

## 'నైరుతి' రాక మరింత ఆలస్యం

మొదటిపేజీ తరువాయి

మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఇప్పుడప్పుడే ఉపశమనం లభించేలా కన్పించట్లేదు. నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమవుతోంది. జూన్ 4, 5 తేదీల్లో ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

వాస్తవానికి మే 26వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని తొలుత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. కానీ, ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి. రుతుపవనాలు నెమ్మదిగా కదులుతుండటంతో వీటి రాక ఆలస్యమవుతోంది. కేరళను తాకిన రెండు, మూడు రోజుల తర్వాత అవి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. గతేడాది, అంచనా వేసిన సమయానికంటే ఎనిమిది రోజులు ముందుగానే మే 24న ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. ఆ తర్వాత మే 26న తెలంగాణలోకి ప్రవేశించాయి.

ఇదిలా ఉండగా.. ఈ ఏడాది సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు తక్కువ పడొచ్చని పేర్కొంది. ఇక, జూన్‌లోనూ యూపీ, హరియాణా, పంజాబ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

## జవాబుదారీతనం ఉండాల్సిందే..

మొదటిపేజీ తరువాయి

పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది.

అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది.

## కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.

## రూ.1500 కోట్ల భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా యత్నం:

మొదటిపేజీ తరువాయి

గండిపేట తహసీల్దార్ ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. డీసీపీ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. "గండిపేట సర్వే నంబర్ 18లో భూమి కబ్జాకు నకిలీ జీవోలు సృష్టించినట్లు గుర్తించాం. నకిలీ పత్రాలు తయారు చేసిన నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయికిరణ్‌లను అరెస్ట్ చేశాం. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నారు. ప్రభుత్వం భూమి క్రమబద్ధీకరించిందంటూ ఫేక్ జీవోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తహసీల్దార్ ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. చట్టబద్ధ హక్కులు లేకుండానే భూమి అమ్మకానికి కుట్ర చేశారు.

ఎకరా రూ.3.5 కోట్లకు విక్రయించేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు చేశాం. బ్యాంక్ పాసు పుస్తకాలు, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నాం. ఈ అక్రమ భూ డీల్‌లో రూ.4కోట్లు చేతులు మారినట్లు గుర్తించాం. బొల్లా బ్రహ్మనాయుడి ఖాతా నుంచి రెండు విడతల్లో డబ్బు బదిలీ జరిగింది. ఆయన ఖాతా నుంచి రూ.1.25 కోట్లు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించాం. బొల్లా బ్రహ్మనాయుడిపై నార్సింగి పీఎస్‌లో కేసు నమోదు చేశాం" అని డీసీపీ తెలిపారు.

## కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

మొదటిపేజీ తరువాయి

అనంతరం కాసర్ల పద్మ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కాసర్ల పద్మకు ఘనంగా నివాళులర్పించారు. కాసర్ల పద్మ 2020లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి మున్సిపల్ ఎన్నికల్లో 27వ కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పటికీ ఆమె ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. పది రోజుల కిందట కాసర్ల పద్మ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆమె మరణించారు. పద్మ మృతి పట్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పాలకవర్గం, పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, ఆమెకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు.. 52 అజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్!

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సాధారణ సమావేశం..**

మేకార్తి దినపత్రిక, మే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఫంక్షన్ హాళ్లలో ప్లాస్టిక్ ప్లేట్లపై నిషేధం.. 203 మంది పారిశుధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా 500 సూచిక బోర్డులు ఏర్పాటు వర్షాకాలం ముంచుకొస్తోంది.. మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తం కావాలి: చైర్మన్ పుల్కం రాజు రోడ్లపై 'కోనో కార్పస్' చెట్ల తొలగింపు.. స్థానంలో పూలు, నీడనిచ్చే మొక్కలు నాటాలని కౌన్సిల్ తీర్మానం జేసీబీ కొనుగోలు రద్దు.. చెత్త సేకరణ కోసం 4 కొత్త ట్రాలీ ఆటోల కొనుగోలుకు ఆమోదం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు.. కాలువల పూడికతీత, రోడ్ల మరమ్మతులు ముమ్మరం విలీన గ్రామాల్లో గుంతల రోడ్లకు మోక్షం.. మట్టితో పూడ్చివేత పనులు ప్రారంభం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే వార్డుల సమస్యల పరిష్కారం: చైర్మన్ పుల్కం రాజు భారత శక్తి న్యూస్ వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సుదీర్ఘంగా సాగింది. పట్టణ పరిధిలోని పలు ప్రధాన ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన 52 ప్రాధాన్యత అంశాలను అజెండాలో పొందుపరిచి ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిపి వాటిని ఆమోదించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాళ్లలో వివిధ శుభకార్యాలు జరిగినప్పుడు ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే 203 మంది పారిశుధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చైర్మన్ వివరించారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారిపై ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించి, వాటి స్థానంలో పర్యావరణానికి మేలు చేసే పూలు, నీడనిచ్చే వృక్షాలను నాటనున్నట్లు తెలిపారు. గత పాలకవర్గం మున్సిపాలిటీకి జెసిబీ కొనుగోలు చేసేందుకు ఇచ్చిన ఆమోదాన్ని రద్దు చేసి, ప్రస్తుత అవసరాల దృష్ట్యా పట్టణంలో చెత్త సేకరణను మరింత వేగవంతం చేసేందుకు నాలుగు ట్రాలీ ఆటోలను కొనుగోలు చేయాలని ప్రస్తుత పాలకవర్గం నిర్ణయించిందన్నారు.




రాబోయే వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సభలో ప్రధానంగా చర్చించారు. వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదేశించారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందకుండా, పట్టణ వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటంతో పాటు, కలుషిత నీరు రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. అంతర్గత రహదారుల మరమ్మతులు, డ్రైనేజీల పూడికతీత పనులను ముమ్మరం చేయాలని, ఎక్కడా వీధి దీపాల సమస్య లేకుండా విద్యుత్ అధికారులు నిరంతరం వార్డులను పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పట్టణంతో పాటు విలీన గ్రామాల్లో గుంతల మయమైన రోడ్లపై మట్టిని పోసి గుంతలను పూడ్చి వేస్తున్నట్లు వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పట్టణంలో 500 సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలతో పట్టణ ప్రగతిని ఉరుకులు పరుగులు పెట్టించి, వేములవాడను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ పుల్కం రాజు మీడియాతో మాట్లాడారు. ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల కౌన్సిలర్లు తమ పరిధిలోని ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, ప్రాధాన్యత క్రమంలో వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కూడ పాల్గొన్నారు.

# నిఘా నీడలో సిసి కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ .బి .గితే

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందగా ముందుకు రావాలి: సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

మేకార్తి దినపత్రిక, మే 30 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 101 సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ




నేరాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడిన నిందితులను త్వరితగతిన గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ముందంజలో సాగుతోందని తెలిపారు. సీసీ కెమెరాలు, డిజిటల్ నిఘా వ్యవస్థలు, ఆధునిక దర్యాప్తు పద్ధతుల ద్వారా నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతోందన్నారు. ప్రజలు, వ్యాపారస్థులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని, తద్వారా పట్టణాల్లో , గ్రామాల్లో సంచరించే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, నేరాలకు పాల్పడిన వ్యక్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయన్నారు. ముస్తాబద్ మండలం తో పాటుగా గ్రామాల్లో స్వచ్ఛందగా ముందుకు వచ్చి 101 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ధాతలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ గణేష్ , ప్రజాప్రతినిధులు , సన్ రైస్ సీసీ కెమెరాల కంపెనీ సభ్యులు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లలో పరిశీలన**

మేకార్తి దినపత్రిక,మే - 30 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎం యూ, ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించి.. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయి? ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. చిన్నారితో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? పాప ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత విద్యను అభ్యసించాలి ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో.. ఆరా తీసి.. ఎక్కడి వరకు చదువుకున్నారు అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు. కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని, మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పుల శంకర్- ఇందిరా దంపతుల కుమార్తె పూజ వివాహ వేడుక ఘనంగా నిర్వహణ!

మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన ఏర్పుల శంకర్- ఇందిరా దంపతుల కుమార్తె పూజ వివాహ వేడుక, దేవి గార్డెన్ లో (మల్యాజ్గిరి ) మార్టిన్ తో ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు దైవ సేవకుడు మాట్లాడుతూ వధూవరులు పూజ -- మార్టిన్ లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రమోషన్ పొందిన పోలీస్ అధికారులు.





మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదోన్నతి (ప్రమోషన్) పొందిన అధికారులను పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**పదోన్నతి పొందిన అధికారులు:**

(హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐ) 1)కె. మురళి 2) బి. రామ్ ప్రసాద్ 3) ఎం. మధుసూదన్ రెడ్డి .ఎఎస్ఐ నుండి ఎస్ఐ పొందిన అధికారులు 4) మహమ్మద్ బాకీ ( ఎఎస్ఐ నుండి ఎస్ఐ గా) 5) యు. నాగేశ్వర్ రావు 6) జె. జగదీశ్వర్ 7) బి.వెంకటరమణ రెడ్డి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో పదోన్నతులు అనేవి హోదాతో పాటు మరింత బాధ్యతను పెంచుతాయని గుర్తుచేశారు. ప్రమోషన్ పొందిన అధికారులు ఇదే రెట్టింపు ఉత్సాహంతో, ప్రజా సేవే పరమావధిగా విధులు నిర్వహించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణ, బాధ్యత, మరియు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయి. బాధ్యతలు పెరిగిన నేపథ్యంలో ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలి అని సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ , అదనపు డీసీపీ (ఎఆర్) సుభాష్ చంద్రబోస్ , కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పదోన్నతి పొందిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొరకు కదులుతున్న చర్చిలు



మేకార్తి దినపత్రిక మే 30సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాకు మద్దతుగా పాస్టర్ డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫీర్ చేపట్టిన లక్ష సంతకాల సేకరణలో భాగంగా బైబిల్ మిషన్ చర్చ్,గుత్తి (అనంతపూరం జిల్లా) తరపున లక్ష సంతకాలను పైగా... రెవ. అద్భుత కుమార్ సేకరించి, డా. రంజిత్ ఓఫీర్ కి అందించడం జరిగింది. సేకరించిన ఈ సంతకాలన్నిటినీ జస్టిస్ ఖ+ బాలకృష్ణన్ కమిషన్ కి రంజిత్ ఓఫిర్ అందజేయనున్నారు. దళిత క్రైస్తవుల హక్కుల కోసం న్యాయమైన డిమాండ్ల కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి చర్చ్ కూడా ముందుకు రావాలని రాష్ట్రీయ మసీహ్ పరిషత్ =వ్రీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫిర్ పిలుపునిచ్చారు.

# వివోఏల దీక్షకు మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీ

మండల అధ్యక్షుడు కోడే రమేష్ ఆధ్వర్యంలో



మేకార్తి దినపత్రిక మే 30 గంభీరావుపేట మండల రిపోర్టర్

భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో వివోఏ ( విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ ) ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించే వారిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. గతంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం గాని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గాని వివోఎల డిమాండ్లను పరిష్కరించడంలో వైఫల్యం చెందాయని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వారి సమస్యలను వెంటనే పరిష్కరించి, తగిన గౌరవం, వేతన భద్రత, ఉద్యోగ భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవాడని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు బిద్ది నర్సింలు నాయకులు పత్తి స్వామి సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ స్వామి దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి తిరుపతి దేవ గౌడ్ నర్సింలు శ్రీనివాస్ గౌడ్ లింగం ప్యాల్య నాయక్ రాజు బాలయ్య నవీన్ దేవేందర్ నాయక్ సత్యం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మెదక్ యంపి రఘునందన్ రావు ఆధ్వర్యంలో సీఎం ఆర్ ఎఫ్ పంపిణీ.

మేకార్తి దినపత్రిక మే 30 మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము,



ఉమ్మడి మెదక్ జిల్లా.మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో నార్లపూర్ గ్రామానికి చెందిన దాదాపు85000 విలువగాల 6 - సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ జరిగింది ఇందులో 1)చింతల హరివిందు 17000 రూపాయలు 2)నీలం ప్రభాకర్ 18,500 3)నీలం హర్షవర్ధన్ 15000 4)వేముల పరశురాములు 11000 5)వేముల విజయ 12000 6)నీలం విజయ్ కుమార్ 9000 /- సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిజెపి నాయకులు అయిన మాజీఉపసర్పంచ్ నీలం సంజీవులు మరియు బోయిన ప్రణయ్ కుమార్ చింతలహరి శినశి రమేష్ బోయిని నాగరాజు మహేష్ అశోక్ కుమార్ వార్డ్ సభ్యులు పాపి పురుషోత్తం మల్లేశం మరియు తదితరులు పాల్గొని బాధ్యత కుటుంబాలకు వారి చేతుల మిదిగా చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి విషయంలో బిజెపి ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకోవడం జరిగింది

# కోనరావుపేట లో టీ ఆర్ స్ జెండా గద్దె కు భూమిపూజా...

వేములవాడ ఆర్ సి, మే 30, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



తెలంగాణ రక్షణ సేన (టి ఆర్ ఎస్ )పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం లోని కోనరావుపేట మండలకేంద్రంలో పార్టీ జెండా పండగ జిల్లా ఇంచార్జ్ మజీద్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ వరద సతీష్ కుమార్. జిల్లా సీనియర్ నాయకులు నూనె మల్లేష్ యాదవ్ మరియు మండల నాయకులు కులేరు వినయ్ ఆధ్వర్యంలో జెండా గద్దె కు భూమి పూజ చేయడం మరియు గద్దె నిర్మాణం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ు=ూ వేములవాడ పట్టణ నాయకులు తోట కనుకయ్య.బిక్షపతి లక్ష్మణ్ ఎల్లారెడ్డిపేట మండలం నాయకులు భాస్కర్ గౌడ్ ఆంజనేయులు జావీద్ నాయకులు మనోజ్. సతీష్. తిరుపతి పాలొగొన్నారు

# రాష్ట్రంలో 30 డీఈఓ పోస్టులు ఖాళీగా పెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసింది.

**– పెండింగ్ బిల్లులు, డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉపాధ్యాయులను తీవ్ర ఆర్థిక క్షోభకు గురిచేస్తున్నారు.**
**– మాజీ మంత్రి హరీశ్ రావు**

మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే కేవలం ముగ్గురే రెగ్యులర్ డీఈఓలు ఉన్నారు. 30 చోట్ల పోస్టులు ఖాళీగా పెట్టి విద్యావ్యవస్థను ప్రభుత్వం గాలికి వదిలేసింది.అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. తక్షణమే రెగ్యులర్ డీఈఓలను నియమించాలి.పాఠశాలల్లో స్కావెంజర్ల బిల్లులు గత ఏడాదివి నాలుగు నెలలు, ఈ ఏడాదివి నాలుగు నెలలు పెండింగ్‌లో ఉండటంతో ఆ భారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పడుతోంది.గత ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడం సరికాదు. కావాలంటే పథకం పేరు మార్చుకోవాలి కానీ, బడుల అభివృద్ధిని ఆపొద్దు. కొత్తగా ఒక్క గది కూడా కట్టే ప్రయత్నం చేయడం లేదు.ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు, డీఏల సమస్యలతో పాటు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ ఎప్పుడు వస్తాయో తెలియని దుస్థితి నెలకొంది.సాధారణంగా సొంత జిల్లాలో డీఈఓగా పనిచేసే అవకాశం రాదు. కానీ శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట బిడ్డ కావడంతో, నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా ఇక్కడ అవకాశం కల్పించాము.నాలుగు సంవత్సరాల పాటు డీఈఓగా సొంత జిల్లాకు సేవలందించి, ఎవరి మనసు నొప్పించకుండా ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఆయన అందరి మన్ననలు పొందారు.వరుసగా ఆరు సంవత్సరాలు పదో తరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడంలో డీఈఓగా శ్రీనివాస్ రెడ్డి చేసిన విశేష కృషి ఎంతో ఉంది.మన ఊరు - మన బడి పనులను వేగవంతంగా పూర్తి



చేయించి, అత్యధిక పాఠశాలలు బాగుపడటంలో ఆయన పాత్ర కీలకం. అదనంగా జిల్లా క్రీడాధికారిగా కూడా బాధ్యతలు చేపట్టి మంచి పేరు తెచ్చుకున్నారు.నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 33 జిల్లాలను ఏర్పాటు చేయడం వల్లే చాలా మందికి డీఈఓలుగా అవకాశం దక్కింది. తద్వారా విద్యావ్యవస్థపై క్లోజ్ మానిటరింగ్ సాధ్యమైంది.ఖానాపూర్‌లో పుట్టి పెరిగిన తిమ్మాయిపల్లి ముద్దుబిడ్డ శ్రీనివాస్ రెడ్డికి ఇది పదవికి మాత్రమే విరమణ, ఆయన సేవలకు విరమణ లేదు. భవిష్యత్తులోనూ ఈ ప్రాంతానికి ఆయన తన సేవలు అందించాలి. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

# మున్సిపల్ కార్పొరేషన్ లో సింగిల్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్.**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మే 30.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో యుఐడిఎఫ్ నిధులతో చేపట్టిన టెండర్లకు సింగిల్ టెండర్లు మాత్రమే దాఖలు అయినందున వెంటనే వాటిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.టెండర్ల ప్రక్రియ పై శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ నాయకులతో పంజాల శ్రీనివాస్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు ముందు మంజూరైన 50 కోట్ల రూపాయల పనులకు టెండర్లు నిర్వహించిన వాటికి ఆమోదం లభించకుండా అడ్డుపడి కాంట్రాక్టర్లు తిరిగి అన్ని డివిజన్లకు ప్రాధాన్యమిస్తూ టెండర్లు నిర్వహిస్తే వాటిలో 87 టెండర్లలో 69 పనులకు సింగిల్ టెండర్ మాత్రమే దాఖలు కావడం చూస్తుంటే మున్సిపల్




కార్పొరేషన్ లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.నగరంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందని, పెద్ద మొత్తంలో పనులకు కేవలం ఒక బిడ్ రావడం పలు అనుమానాలకు తావిస్తోందని,టెండర్ ప్రక్రియలో పోటి లేకపోవడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశం ఉందని,ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని , పెద్ద,పెద్ద పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీపడే అవకాశం ఉన్నా ఈసారి సింగల్ టెండర్ మాత్రమే వేయడం వెనుక ఆంతర్యమేంటో అర్థంకావడం లేదని,నగర ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయని,బిడ్ పక్రియ పారదర్శకత అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నగర పాలక సంస్థలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీనీ,ఆ పాలక వర్గాన్ని మచ్చిక చేసుకోవడంలో కాంట్రాక్టర్లు ముందుంటారని, బల్దియాలో ఎలాంటి టెండర్ల ప్రక్రియ జరిగినా కాంట్రాక్టర్ల పెత్తనం కనబడుతుందని, ఐఏఎస్ అధికారి కమిషనర్ గా ఉన్నప్పటికీ అవినీతి రాజ్యమేలుతుందని, అధికారులకు మున్సిపల్ పై పట్టు లేకపోవడం సిగ్గుచేటని, వెంటనే మున్సిపల్ లో దాఖలైన సింగిల్ టెండర్లను రద్దు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, టేకు మల్ల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

# నిరుపేద గీత కార్మిక కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం .

**ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సేఫ్టీ కిట్లు వాడాలని గీత కార్మిక కుటుంబాలను కాపాడుకోవాలని విన్నపం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్**

మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన గుండగోని రాజు ప్రమాదవశాత్తు చిన్న వయస్సులో తాడి చెట్టు పైనుండి పడి మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుకున్న నాగపురి కిరణ్ కుమార్ గ్రామానికి వెళ్లి, రాజు కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంలో రాజు గౌడ్ కు 6 నెలల పసి పాప,4 సం.బాబు ఉండడం మరియు వారికి ఎటువంటి ఆస్తులు లేకపోవడం , కనీసం ఉన్న ఇల్లు కూడా దీనస్థితి లో ఉండటం చూసి 10,000 రూ.( పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని రాజు గౌడ్ సతీమణి పావని కి అందజేశారు. తప్పకుండా భవిష్యత్తులో రాజు గౌడ్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగపురి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దయ చేసి గీత కార్మిక కుటుంబాలు సేఫ్టీ కిట్లు వాడాలని, చిన్న చిన్న పిల్లలు ఉన్న రాజు కుటుంబాన్ని చూస్తుంటే గుండె తరుక్కు పోతుందని, అందరు సేఫ్టీ కిట్లు వాడి కుటుంబాలను కాపాడుకోవాలని విన్నపం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలితా-మల్లేశం, వల్లంపట్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాశం కాంగ్రెస్ వార్డు సభ్యులు నలగొప్పుల రాజుగౌడ్, మల్లిగారి రంజిత్, గుండెగోని స్వాతి - రాకేష్ మరియు



కాంగ్రెస్ సీనియర్ నాయకులు నలగొప్పుల వెంకటయ్య గౌడ్,ఆలేటి లింగం, గుండెగోని రామచంద్రం, పోతిరెడ్డి నర్సింలు, చింతల మల్లారెడ్డి,నలగొప్పుల కృష్ణమూర్తి గౌడ్, గుండెగోని రాజు,ఇప్పల మల్లేశం,వీణ రహీమ్, గుండెగొని శ్రీశైలం, చెట్టుకురి యుగంధర్ ,సోషల్ మీడియా వేల్పుల అశోక్, కొత్త దినేష్ ఆలేటి నరేష్,వంగపల్లి సాయితేజ, మరియు గ్రామ పెద్దలు ఛ యువకులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో నార్కోటిక్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు...

మేకార్తి దినపత్రిక మే 30 ముస్తాబాద్

మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా ముస్తాబాద్ పట్టణంలోని పలు షాపులు, వాణిజ్య సంస్థల్లో పోలీసులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వస్తువులు, మాదకద్రవ్యాల నిల్వలు లేదా విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ తనిఖీలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.



# పంచాయతీ అధికారులకు పైసలు ఇస్తే ఇంటి నిర్మాణానికి ఇష్టారీతిన పర్మిషన్

- అక్రమ నిర్మాణాలను ఆపే అధికారే లేడా?.........
- రోడ్డు మీద అయినా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చు
- కలెక్టర్ కు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు కూడా స్పందన కరువా......?
- దిక్కు తోచని స్థితిలో ఫిర్యాదుదారులు...





మేకార్తి దినపత్రిక మే 30 గంభీరావుపేట మండల రిపోర్టర్

పంచాయతీ అధికారులకు పైసలిస్తే ఇంటి నిర్మాణానికి స్థలంతో సంబంధం లేకుండా సెట్ బ్యాగ్ లేకుండా విచ్చలవిడిగా పర్మిషన్లు తీసుకోవచ్చు అనడానికి మండల కేంద్రంలో నిర్మిస్తున్న బరిగేల కళ్యాణి నిర్మిస్తున్న ఇల్లు నిదర్శనం. వివరాలకు వెళితే గత సంవత్సరంలో దోసలగూడెం కాలనీలో బరిగెల కళ్యాణి భర్త రాజు అనువారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు అయినది. కాగా వీరికి ఉన్న స్థలంలో ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుకు ఆనుకొని ఇంటి నిర్మాణం ప్రారంభించారు. బరిగేలా నర్సింలు, పత్తిరి సతీష్ అనువారు తమ కాళీ స్థలాలు ఇంటి నిర్మాణం వెనుక ఉన్నాయని భవిష్యత్తులో తాము ఇంటి నిర్మాణం చేసుకుంటే ఎలాంటి వాహనాలు వెనుకకు రాలేవని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ చేసుకొని ఇంటిని నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి నవంబర్19 రోజున తమ ఇండ్ల ఆవరణలో ఎలాంటి సేట్ బ్యాగ్ లేకుండా ఇంటి నిర్మాణం జరుగుతుందని, దీనికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వరాదని, సెట్ బ్యాక్ అయ్యాకే పనులు ప్రారంభించాలని ఆక్షేపణ పత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకుండా బేస్ మీట్ వరకు నిర్మాణ పనులు జరగడంతో తిరిగి మళ్లీ అభ్యంతరం తెలపడంతో సదర్ పంచాయతీ కార్యదర్శి ఇంటి నిర్మాణ పనులను తెలుపుదల చేశారు. పంచాయతీ కార్యదర్శి నిర్మాణదారులతో ఇంటి పక్కన వారి కి ఎలాంటి అభ్యంతరం లేదని రాతపూర్వకంగా ఇస్తేనే ఇంటి నిర్మాణ పనులు చేసుకోవడానికి అవకాశం ఇస్తానని లేనిచో నిర్మాణ పనులు నిలపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఇంటి నిర్మాణం యజమాని అభ్యంతరం తెలిపిన వారిపై ఒత్తిడి తీసుకొచ్చి తామే ఒక తెల్ల కాగితంపై ఎలాంటి అభ్యంతరం లేదని రాసి సదరు నర్సింలు, సతీష్ లతో బెదిరించి సంతకాలు చేయించి పంచాయతీ కార్యదర్శి కి ఇచ్చినట్లుగా బాధితులు తెలియజేశారు. తిరిగి పనులు మొదలవులతో పంచాయతీ కార్యదర్శి దగ్గరికి వెళ్లి ఇదేంటని అభ్యంతరం తెలిపిన వారు అడుగగా మీరు ఎలాంటి అభ్యంతరం లేనట్టు లెటర్ ఇచ్చినందుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అట్టి లెటర్ కు మాకు ఎలాంటి సంబంధం లేదని వారు ఎంత చెప్పినా పంచాయతీ కార్యదర్శి వినకపోవడంతో ఈనెల 5 మరియు 11వ తేదీలలో రెండు సార్లు ప్రజావాణిలో సైతం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం ఏంటని కలెక్టర్ అధికారులను పంపిస్తానని సమాధానం చెప్పి పంపించారు. రెండవసారి ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి వివరాలతో పాటు నిర్మాణ ఫోటోలతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, గంభీరావుపేట ఎంపీ ఓ గారు ఫిర్యాదుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచారణకు వచ్చినట్లుగా తెలుసుకొని, అక్కడికి ఫిర్యాదుదారులు వెళ్ళాగా ఎంపీ ఓ సైతం ఇంటి నిర్మాణం కచ్చితంగా చేసుకొని తిరతారని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని వారికి తెలుపగా, ఇదే విషయాన్ని రాతపూర్వకంగా వ్రాసియమని సదరు ఫిర్యాదుదారులు ఎంపీ ఓను కోరినట్లు తెలిపారు. ఆఫీస్ కి వస్తే అధికారికంగా రాసి ఇస్తానని ఎంపీవో తెలుపగా ఫిర్యాదారులు సదరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళగా మళ్లీ ఇక్కడికి ఎందుకు వచ్చారని ఎదురు ప్రశ్నించిన ఎంపి ను చూసి ఫిర్యాదుదారులు అవాక్కయ్యారు రాతపూర్వకంగా రాసిస్తానని రమ్మని చెప్పి ఇలా మాట్లాడుతున్నారేంటని అడుగగా ఇక్కడి నుండి వెళ్లకపోతే మీపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని ఎంపీ ఓ ఫిర్యాదారులను బెదిరించినట్లుగా తెలిపారు. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుకు సైతం స్పందన లేకుండా పోయిందని, పంచాయతీ కార్యదర్శులు పలుమార్లు సందర్శించిన పనులు ఆపుతానని తెలుపుతూ వారితో కుమ్మక్కై డబ్బులకు కక్కుర్తి పడి విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చాడని అందుకే ఈ విధంగా రోడ్లపై విచ్చలవిడిగా ఇంటి నిర్మాణలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మీకు ఏదైనా కావాలంటే నిర్మాణం చేస్తున్న వారితో మాట్లాడి మీకు సెటిల్మెంట్ చేస్తానని పంచాయతీ కార్యదర్శి చెప్పడం దారుణమన్నారు. న్యాయం చేయాల్సిన అధికారులే ఇంత దిగజారిపోతే ఇక తాము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక చివరికి విలేకరులను సాంప్రదించాల్సి వచ్చిందని వారు తమ ఆవేదనను విలేకరులతో తెలుపుకున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు ఇట్టి నిర్మాణంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, విచారించి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

## చేతికి అందేలా వేలాడుతున్న విద్యుత్ తీగలు.

- పట్టించుకోని విద్యుత్ అధికారులు.
- ప్రమాదాల నుండి కాపాడాలని రైతు వేడుకోలు.

మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం రాంపూర్ గ్రామంలోని బండారి అంజయ్య అనే రైతు వ్యవసాయ బావి దగ్గర చేతికందేలా విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ట్రాక్టర్లు దున్నడానికి, వరి చేను కోయడానికి యంత్రాలు రాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. మధ్యలో రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గత ఆరు నెలల నుండి జేఎల్ఎం, లైన్ మెన్, ఏఈ, ఏడీఈ లకు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బావుల వద్దకు వెళ్లే రైతులు, కూలీలు, మేత మేసే పశువులు విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభాలు వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నాడు.

## భారత్ పర్యటనలో ట్రంప్ కుమార్తె!

మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫానీ ట్రంప్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చారు. శుక్రవారం భారత్ చేరుకున్న ఆమె, ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించి,అందుకు సంబంధిం చిన చిత్రాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.పర్యటనలో భాగంగా ఆదివారం టిఫానీ ట్రంప్,ఆగ్రాకు వెళ్లనున్నారు. ప్రపంచంలోని అద్భుత కట్టడాల్లో ఒకటైన తాజ్ మహల్ ను సందర్శించనున్నారు.అక్కడ నుంచి ఆమె రాజస్థాన్ లోని జైసల్మేర్ లో కూడా పర్యటించనున్నట్లు తెలుస్తుంది,ఇది ఆమె వ్యక్తిగత పర్యటన అయినప్పటికీ ముం దు జాగ్రత్త చర్యలో భాగంగా అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.కాగా టిఫానీ,భారత కు రావడం ఇది తొలి సారి కాదు 2018లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్,భారత్ లో అధికారికంగా పర్య టించారు. అప్పుడు తండ్రితో పాటు టీఫాని ట్రంపు, కూడా ఇక్క డికి వచ్చారు. ఈమె ట్రంపు రెండో భార్య కుమార్తె.

## గోమాత కళేబారాలను దేవాలయాల వద్ద పడేసిన వారిని కఠినంగా శిక్షించాలి






మేకార్తి దినపత్రిక : మే - 30 శనివారం కోరుట్ల టౌన్ “రిపోర్టర్”సాంబార్ మహేష్

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో మొన్న గురువారం బక్రీద్ రోజున కొందరు హిందు వ్యతిరేకులు గోమాత కళేబరాలు జాతీయ రహదారిపై ఉన్న లక్ష్మీనారాయణ స్వామి దగ్గర పడవేయడం జరిగింది దీని గురించి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు, జిల్లా నాయకులు సుదవేని మహేష్, బీజేవైఎం నాయకులు కళల సాయి చందు,మైనార్టీ నాయకులు ఎం ఎస్ అక్మల్ లు మాట్లాడుతూ శాంతి యుతంగా ఉన్న కోరుట్ల పట్టణంలో మత విద్వేషాలు సృష్టించడం కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీయడం కోసం కొందరు హిందు ద్రోహులు ఇలాంటి పని చేసారని వారిని వెంటనే శిక్షించాలని దిని వెనుక ఉన్నవారిపై సమగ్ర విచారణ జరిపి బద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సంఘటన పై హిందు సంఘాలు బీజేపీ తప్ప కాంగ్రెస్ కానీ బి ఆర్ ఎస్ కానీ స్పందించక పోవడం శోచనీయం అని హిందువుల ఓట్లు తప్ప హిందువుల సమస్యలు పట్టవా అని విమర్శించారు ఇక ముందట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని పత్రిక సమావేశం అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా ఎస్ ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్,మ్యాకాల గణేష్ , మడవేని నరేష్,గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ,బెక్కం అశోక్, మైదం సత్యనారాయణ, రాధారపు సత్యనారాయణ, ఉప్పులూటీ రాఘవులు,చెట్ పెల్లి ఓం ప్రకాష్,తల్లపెల్లి శ్రీనివాస్,మామిడి మల్లేష్ రెడ్డి, ధమ్మా సంతోష్,కముటాం శ్రీను, తైదల ప్రశాంత్,చిట్యాల రాజేందర్,దామ శ్రవణ్, నారవేని విజయ్,బాల్క ప్రేమసాగర్ పాల్గొన్నారు.

## విజయ గణపతి దేవాలయానికి వాటర్ ప్యూరిఫై డొనేట్ చేసిన అంబాల రాజేశ్వరరావు..



హైదరాబాద్, మేకార్తి దినపత్రిక మే30:.

దేవాలయానికి వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా విజయ గణపతి దేవాలయానికి బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు వాటర్ ప్యూరిఫై డొనేట్ చేశారు. శనివారం సీతాఫల్మండి డివిజన్ బ్రాహ్మణ బస్తీలో ఉన్న ఆలయానికి బిజెపి సీనియర్ నాయకులు వెంకట రమణ, రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరితో కలిసి అంబాల రాజేశ్వరరావు ఆలయ పూజారులకు మినరల్ వాటర్ మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు రాజేశ్వరరావు ను అభినందించి ఆశీర్వదించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులు నీటి ఇబ్బందులు ఉండొద్దని ఉద్దేశంతో సేవ దృక్పథంతో వాటర్ ప్యూరిఫై మిషన్ ఏర్పాట్లు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్ నాయుడు, శ్యామ్, క్రాంతి గిరి, లక్ష్మణస్వామి, శర్మ, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



మేకార్తి దినపత్రిక, మే 30 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆవిర్భవ దినోత్సవం ఈ సందర్భంగా 1970 వ మే 30 తేదీ సంవత్సరంలో ఆవిర్భావ దినోత్సవం కార్మికుల శ్రమజీవుల కోసం పోరాటం చేసిన సిఐటియు కు అదే విధంగా జెండా పండుగ చేసుకుంటూ కార్మికులకు సరైన వేతనం గురించి ఎన్నో పోరాటాలు చేసిన సిఐటియు జెండా ఆవిష్కరణ లోకిని శ్రీనివాస్ మద్దతుగా గ్రామపంచాయతీ కార్మికులు తన జీవితాలు దినదిన చర్యలుగా వెనుకబాటుకు వారికి సరైన వేతనం లేక విలవిలలాడుతూ మూడు నెలల వేతనాలు నెలలుగా జీతాలు రాక అప్పులు చేసి అప్పుల బాధకు వారి ఆకలికి అనుపటించిపోతున్న కార్మికులకు ఈ ప్రభుత్వమైనా పట్టించుకోని నెలగా వారికి వేతనాలు అందజేయాలని వారి సాధక బాధకాలు ప్రభుత్వానికి విన్నపించడం జరిగింది ఇందులో పాల్గొన్న వారు సిఐటియు సి డబ్ల్యూ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు లోకిని శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పల్నాటి బాబు అబ్రహం లక్ష్మీ బడుగు బిక్షపతి బిట్ల మల్లయ్య మీసాబాలెళ్ళు మెరుగు మల్లేశం తదితరులు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన కార్మిక సోదరులందరికీ ధన్యవాదాలు

## నర్సక్కపేట గ్రామంలో పేదలకు ఉచితంగా

### ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల బియ్యం అందజేస్తున్న బెంద్రం.శంకరమ్మ

మేకార్తి దినపత్రిక మే 30 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఇల్లంతకుంట మండల నర్సక్కపేట గ్రామంలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 ఖ+ ల చొప్పున బియ్యం అందజేస్తున్న బెంద్రం.శంకరమ్మ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో నీరు పేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల బియ్యం ఐదు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు, నేను చెప్పిన ప్రతి హామీ నెరవేర్చుతూన్నానాన్నారు, ఈ బియ్యం పంపిణీ సహాయ కార్యక్రంలో మాజి సర్పంచ్ ముత్యం.తిరుపతి నిరటీ.మధు నిరటి.వెంకటేష్ బద్దం.తిరుపతి రెడ్డి బొల్ల.మల్లారెడ్డి అన్నడి.ఎల్లారెడ్డి బద్దం . సత్తిరెడ్డి బెంద్రం.సత్యనారాయణ దూది.శ్రీనివాస్ చందు లబ్దిదారులు, పలుగోన్నారు.

## జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యనందించేందుకు

## డిఇఓ శ్రీనివాస్ రెడ్డి విశేష కృషి చేశారని జిల్లా కలెక్టర్ కే. హైమావతి

మేకార్తి దినపత్రిక మే 30 సిద్దిపేట జిల్లా ప్రతినిధి





పదవి విరమణ పొందుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డికి శనివారం జిల్లా అధికారులు పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నింటిలలో విద్యాశాఖ చాలా ముఖ్యమైనదని ఉపాధ్యాయ సంఘాలను, విద్యార్థి సంఘాలను సమన్వయం చేస్తూ జిల్లాలో ఎలాంటి చిన్న సమస్య కూడా విద్యాశాఖల రాకుండా ఇంత ముఖ్యమైన విద్యాశాఖను మొఖంలో ఎలాంటి స్ట్రైస్ కనబడకుండా విజయవంతంగా నిర్వహించి ఎలాంటి రీమార్కులు లేకుండా పదవీ వివరణ పొందడం గొప్ప విషయం అని అన్నారు. నేను ఒకప్పుడు పాఠశాల ఉపాధ్యాయురాలు గానే పనిచేశానని విద్యా వ్యవస్థను నడిపించడం సాధారణ విషయం కాదని అన్నారు. పాఠశాలల్లోనే ఉత్తమ పౌరులు రూపొందుతారని జిల్లాలో ఉత్తమ పౌరులను రూపొందించడంలో 24 గంటలు జిల్లా అధికార యంత్రాంగానికి తోడ్పాటు నందించి ఉత్తమ అధికారిగా ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇలాంటి కమిటెడ్ ఆఫీసర్ రిటైర్డు అవడానికి జిల్లాకు కొంత లోటు ఐన ఉద్యోగికి పదవీ విరమణ సాధారణం కాబట్టి వారి సేవలు అవసరమైనప్పుడు అందించాలని ఆకాంక్షించారు. టీచర్స్ పై నమ్మకం ను కలిగించినప్పుడే విద్యా వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. ఆ దిశగా విశేష కృషి చేసిన శ్రీనివాస్ రెడ్డి చిరస్మరణీయుడు అని అన్నారు.పదవి విరమణ పొందుతున్న శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సొంత జిల్లాలో కమిట్మెంట్ తో పని చేసి 5 వేల మంది ఉపాధ్యాయ సిబ్బంది, టీచర్స్ యూనియన్స్, స్టూడెంట్స్ యూనియన్స్ పేరెంట్స్ తో మంచి సంబంధాలు నెలకొల్పుతూ జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో జిల్లాలో 10 వ తరగతి పరీక్షలలో ఉన్నత స్థానంలో నిలుపడం నా జీవితంలో ఎప్పటికీ మరువలేనని సంతోషం వ్యక్తం చేసి జిల్లాలో విద్యాభివృద్ధికి నాకు ఎంతో తోడ్పాటు నందించిన జిల్లా కలెక్టర్ హైమావతి కి తోటి జిల్లా అధికారులకు కృతజ్ఞతలు అని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు డీఈఓ తో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, డిసిఓ వరలక్ష్మి,డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జెడ్పి సీఈఓ రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, ఎల్డిఎం హరిబాబు, ఇడి ఎస్సీ కార్పొరేషన్ విజయభాస్కర్, డిఎస్సీడిఓ హమీద్, డిఆర్డిఓ సుధీర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

## కొత్తగా వచ్చిన కార్యదర్శి నీ సన్మానించిన కొత్తపల్లి గ్రామస్తులు



మేకార్తి దినపత్రిక మే 30 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శనివారం రోజు కొత్తపల్లి గ్రామానికి నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ను గ్రామ పంచాయతీ ఆవరణలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బీజేపీ నాయకులు శ్రవణ్ యాదవ్ మరియు శ్రీనివాస్ యాదవ్ అదే విధంగా గ్రామస్థులు బాలరెడ్డి బంటు మహేష్ వార్డు సభ్యులు గంధం ఎల్లయ్య పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

### – విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరిగే విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలి

### – జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

మేకార్తి దినపత్రిక మే 30 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా శనివారం రోజున జిల్లాలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ ఛాంబర్, స్పెషల్ బ్రాంచ్, రిసెప్షన్, డీసీఆర్బీ, పరిపాలన విభాగం, ఆర్మ్ రిజర్వ్ విభాగం, ఐటీ కోర్, సైబర్ క్రైం, షీ టీమ్, భరోసా, జాగిలాల విభాగం, పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలు, వాహనాల విభాగంతో పాటు ఇతర శాఖలను సందర్శించి, అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు.పోలీస్ శాఖలోని అధికారులు వివిధ విభాగాల విధులు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర గురించి, ప్రజల భద్రత కోసం అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యతో పాటుగా సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలు, అంశాలపై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. సాంకేతికత అందిపుచ్చుకుని పోలీస్ శాఖ సమర్థవంతంగా సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ రవి, ఆర్.ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) బృందం.



మేకార్తి దినపత్రిక మే 30 ప్రతినిధి

2026 జూలై 31, ఆగస్టు 1, 2 తేదీల్లో అమెరికా మేరీల్యాండ్‌లో నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించింది. ఆటా సభల సందర్భంగా చేపట్టే కార్యక్రమాలను కేటీఆర్ గారికి వివరించారు ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ఆటా కాన్ఫరెన్స్ నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల. ఈ సందర్భంగా అమెరికాలోని భారతీయుల పరిస్థితులు, రాజకీయాలపై చర్చించారు.అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ రెడ్డి బండా పాల్గొన్నారు. ఆటా మహా సభలకు హాజరయ్యేందుకు కేటీఆర్ సానుకూలంగా స్పందించారు.

## ప్రజా సేవలో ప్రముఖులు ఇంటింటికీ వెళ్లి ఆధార్ అతెంటికేషన్

### – ప్రముఖుల సూచన మేరకు సేవలందించిన పంచాయతీ కార్యదర్శి

మేకార్తి దినపత్రిక : మే – 30 శనివారం కోరుట్ల టౌన్ "రిపోర్టర్"సాంబార్ మహేష్ బుగ్గారం / జగిత్యాల జిల్లా :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా పింఛన్ పొందుతూ ఆధార్ అతెంటికేషన్ కోసం రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను, వృద్ధులను పలువురు ప్రముఖులు గుర్తించారు. వారి అతెంటికేషన్ సకాలంలో కాకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించారు.గ్రామ ప్రముఖులు నక్క రాజయ్య,చుక్క గంగారెడ్డి, జంగ శ్రీనివాస్, పోగుల తిరుపతి లతో పాటు వార్డ్ సభ్యులు బెజ్జారపు రాజు,దూడ పోచరాజు తదితరులు గ్రామంలో ఉన్న దివ్యాంగులను, కురువృద్ధులను ప్రత్యేకంగా గుర్తించారు.బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి ఇంటింటికీ వెళ్ళి వాళ్లందరికీ ఆధార్ అతెంటికేషన్ చేయాల్సిందిగా కోరారు. ప్రముఖుల కోరిక మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్బర్ తన విధి నిర్వహణ బాధ్యతలను సక్రమంగా చేపడుతూనే వారి సూచనల మేరకు ప్రజల వద్దకే వెళ్లి సేవలు అందించారు. వీధుల్లో తిరుగుతూ గ్రామ పంచాయతీ వరకు రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను,కురు వృద్ధులను గుర్తించి వారికి ఆధార్ అతెంటికేషన్ ఫోటోలు, వేలిముద్రలు తీసుకొని వాటి ద్వారా పింఛన్ దారుల లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ ప్రక్రియను పంచాయతీ కార్యదర్శి అక్బర్ తో పూర్తి చేయించారు. అలాగే ఆయా ప్రాంతాలలో గల మామూలు పెన్షన్ దారులకు కూడా ఆధార్ అతెంటికేషన్ సేవలు అందింప జేశారు.భగ – భగ మండుతున్న ఎండలను కూడా లెక్క చేయకుండా శనివారం మిట్ట మధ్యాహ్నం వారు ఇంటింటికి తిరిగి సేవలు అందించడం పట్ల బుగ్గారం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వారి సేవలను కొనియాడుతూ అభినందనలు కూడా తెలియజేస్తున్నారు. వీరితో పాటు సిబ్బంది దూడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఐపీ, ప్రత్యేక దర్శనాలెందుకు: మద్రాస్ హైకోర్టు




దేవుని ముందు అందరూ సమానమేనని, ఎక్రా దర్శనాలెందుకని తమిళనాడు ప్రభుత్వాన్ని మద్రాస్ హైకోర్టు ప్రశ్నించింది. ఆలయాల్లో ఎక్రా, ప్రత్యేక దర్శనాలు రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్పై విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పుడు గుడికి వెళ్తే అప్పుడు వారి కోసం దేవుడు వేచి చూస్తూ ఉంటాడని అనుకోవద్దని చురకలంటించింది. ఇక సనాతన ధర్మం.. కులం, భౌతిక సంపద ఆధారంగా వివక్ష చూపదని పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు..!!

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com